# ఖమ్మం హమాలీలకు కల్లూరు హమాలీలు సంఘీభావం

కల్లూరు ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి). ఖమ్మంలో మార్బుల్ హమాలీ కూలి రేట్లు పెంచాలని వారం రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులకు ఖమ్మం జిల్లా హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ కల్లూరు బ్రాంచ్ కమిటీ (ఐఎఫ్టియు) ఆదివారం మద్దతు తెలియజేసింది.
మార్బుల్ షాపుల యజమానులు తమ మొండి వైఖరి విడనాడి వెంటనే హమాలి ప్రతినిధులను చర్చలకు పిలవాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కమిటీ డిమాండ్ చేసింది. సంబంధిత లేబర్ అధికారులు కలగజేసు కోవాలని కమిటీ కోరింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే పుల్లారావు ,ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ నాయకులు జై మాల్యాద్రి, కల్లూరు బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు బి సత్యం,కార్యదర్శి ఎన్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు

ప్రజాజ్యోతి
సోమవారం । 22। ఏప్రిల్ । 2024
ఖమ్మం

# నా గెలుపు కోసం సైనికుల్లా పని చేయండి

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు అండగా ఉంటా...

## పార్లమెంట్‌లో ప్రజా గొంతుకనై ప్రశ్నిస్తా. నామ నాగేశ్వరరావు.

కారేపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం మండల టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం వైఎస్సార్ ఫంక్షన్ హాల్ లో జడ్పీటీసీ వాంగుటోత్ జగన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణా ప్రయోజనాలు కాపాడేందుకు పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓటర్లను కోరారు.ఇప్పుడు కష్టపడి గెలిపించండి...ఐదేళ్లు మీకు అండగా ఉండి, కార్యకర్తలను కాపాడుకుంటానని చెప్పారు.బూత్ స్థాయిలో రాత్రి%శీ%బవళ్ళు సైనికుల్లా పని చేసే, తనను గెలిపించాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని వివరించి, చైతన్య పర్చాలన్నారు.10 ఏళ్ళు కేసీఆర్ నిర్దేశకత్వం లో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నామని , కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ప్రజల్ని అంటిపెట్టుకొని, పని చేయలన్నారు. తెలంగాణ కు పూర్వ వైభవం రావాలంటే బీఆర్ ఎస్ అభ్యర్థులు గెలవాలన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామను చారిత్రాత్మకంగా గెలిపించుకోవడం ద్వారా బీఆర్ ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడడం ఒక్క బీఆర్ఎస్ వల్లనే సాధ్యమవు తుందన్నారు.

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవడంద్వారా పార్టీని కాపాడుక ోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమర్థవంతంగా పని చేసే నామ నాగేశ్వరరావు గెలిస్తేనే**

మిగతా 2లో



# ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి

ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సహాయ రిటర్నింగ్ అధికారులతో లోకసభ సాధారణ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. మొదటి ర్యా%శీ%డమైజేషన్ తదుపరి ఇవిఎం యంత్రాలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్‌రూం లకు తరలించినట్లు ఆయన



అన్నారు. మే, 3, 4 తేదీల్లో ఇవిఎం ల రెండో ర్యా%శీ%డమైజేషన్, కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాల న్నారు. ఇందుకై కమీషనింగ్ కొరకు స్ట్రాంగ్ రూం కు దగ్గర్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా [illegible] తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియపై అభ్యర్థులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలో చేపట్టాల న్నారు. ఇవిఎం ల రవాణాలో హమాలీలకు అసెంబ్లీ సెగ్మెంట్ తెలిసే విధంగా టీ షర్టులపై స్టిక్కర్లు వేయించాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీని ఈ నెల 25 నుండి చేపట్టాలన్నారు. ఇంటింటికి పంపిణీ చేయాలని, బల్క్ పంపిణీ చేయరాదని ఆయన తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో సెక్టార్ అధికారులు పూర్తిగా భాగ స్వామ్యం అయి, పంపిణీ పర్యవేక్షణ చేయాల న్నారు. ఓటర్ స్లిప్పులతో పాటు ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్, ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పిం చాలని, సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని ఆయన అన్నా రు. పోలింగ్ తేదీ, సమయం తెలియజేస్తూ, పోలింగ్ స్టేషన్‌లకు వచ్చేలా ఓటర్లకు ఆహ్వానం పలకాలన్నారు.

సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటుచేసి నట్లు, అట్టి వాహనాలు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రారంభించి, సెక్టార్ అధికారులకు అప్పగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో జిల్లాకు ఎపిక్ కార్డులు వస్తాయని, మరో రెండు రోజుల్లో ఎపిక్ కార్డుల

మిగతా 2లో

## ప్రధాని నరేంద్ర మోడీ మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం

# ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి ఓట్లు అడగాలి

ఖమ్మం ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి

నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గత అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డు తొలగించేందుకు , హత్యకు కుట్ర పన్నిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల రాజేష్ డిమాండ్ చేశారు . నగరంలోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంజీరాల మాట్లాడారు . పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే మతోన్మాద బీజేపీ పార్టీ అభ్యర్థులు ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి , ఓట్లు అడగాలని అన్నారు . బయ్యారం

మిగతా 2లో



## అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూములకు
# ఈవీఎంల తరలింపు ప్రక్రియ పూర్తి
## - జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి

అసెంబ్లీ సెగ్మెంట్లల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఇవిఎం ల మొదటి ర్యా%శీ%డమైజేషన్ పిదప నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోదాం ఈవీఎంలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లల్లో ఏర్పాటుచేసిన ఇవిఎం స్ట్రాంగ్ రూంలకు తరలింపు ప్రక్రియను ఆదివారం చేపట్టినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం తెరచి, ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ ల సహాయ రిటర్నింగ్ అధికారులకు, వారి వారి అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఇవిఎంలను స్ట్రాంగ్ రూంలకు టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీసుల్లో పటిష్ట భద్రతతో తరలించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి వైరాలోని బాలికల సోషల్ వెల్ ఫెర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి మధిరలోని పాలిటెక్నిక్ కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి, సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఇవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన విధంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 497 వివిప్యాట్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కు 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు 312 బ్యాలెట్ యూనిట్లు, 312 కంట్రోల్ యూనిట్లు, 352 వివిప్యాట్లు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కు 332 బ్యాలెట్ యూనిట్లు, 332 కంట్రోల్ యూనిట్లు, 375 వివిప్యాట్లు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు 364 బ్యాలెట్ యూనిట్లు, 364 కంట్రోల్ యూనిట్లు, 411 వివిప్యాట్లు తరలించి, భద్ర పర్చడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, తహశీల్దార్లు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీజేపీ పార్టీ ప్రతినిధి వి. రాజేష్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి జి. పున్నయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి ఓట్లు అడగాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉక్కు ఫ్యాక్టరీ ,కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీల అమలును బీజేపీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని జంజీరాల విమర్శించారు . నిరుద్యోగులకు ఉపాధి , రైతులకు రుణమాఫీ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు . పెట్రోల్,డీజిల్ , గ్యాస్ నిత్యావసర ధరలను నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని ఆరోపించారు. ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే నామ నాగేశ్వరరావు ఖమ్మం కు కేంద్రం నుంచి తెచ్చిన నిధులు , చేసిన అభివృద్ధి చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు హామీలను నెరవేర్చి ప్రజల మెప్పు పొందుతుందని జంజీరాల రాజేష్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి , కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ తో పెద్దపీట వేస్తోందని తెలిపారు. మోడీ ప్రభుత్వం రైతులకు ఎంఎస్పీ కల్పిస్తామని మోసపూరిత మాటలు చెప్పి , గుర్రాలతో తొక్కించిన విషయాన్ని జంజీరాల గుర్తు చేశారు . బీజేపీ పార్టీ అభ్యర్థులు ప్రజలను ఓట్లు అభ్యర్ధించే క్రమంలో, లక్ష 60 వేల కోట్ల అప్పును ఏవిధంగా తీరుస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 37వ డివిజన్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఉడుత లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన దమళ్ళ సత్యం

ఖమ్మం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి ) : ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మాల మహానాడు నాయకులు, ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం కుమారుడి వివాహానికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యనారాయణ హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి గౌతమ్ బుద్ధ చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బండి కుమార్, వేణు, యోనా, రత్నం, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బట్వాడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే, 3 నుండి హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఇందుకై సరిపోను టీముల ఏర్పాటు చేయాలన్నారు. హెూం ఓటింగ్ టీములకు శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మే, 3న ప్రారంభం అవుతున్నందున, దీనికి ముందు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రోజువారి హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ భద్రపర్చుటకు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం ను తెరవడం, మూయడం చేసు సందర్భంలో అభ్యర్థులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో తెరవడం, మూయడం చేయాలన్నారు. వివిస్టి టీములని క్రియాశీలం చేయాలన్నారు. అనుభవజ్ఞులైన వీడియోగ్రాఫర్ లను వివిస్టి టీములలో వినియోగించాలన్నారు. మేజర్ సభలు, కార్యక్రమాల్లో సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యేలా చూడాలన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక సదుపాయాలకల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో మంజూరు పనులు ఈ నెల 23 లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే నెల 1,2, 6,7 తేదీల్లో పోలింగ్ శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్రియాశీలకంగా వుంటూ, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నా గెలుపు కోసం సైనికుల్లా
# పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

స్టేషన్‌లకు వచ్చేలా ఓటర్లకు ఆహ్వానం పలకాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటుచేసినట్లు, అట్టి వాహనాలు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రారంభించి, సెక్టార్ అధికారులకు అప్పగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో జిల్లాకు ఎపిక్ కార్డులు వస్తాయని, మరో రెండు రోజుల్లో ఎపిక్ కార్డుల బట్వాడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే, 3 నుండి హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఇందుకై సరిపోను టీముల ఏర్పాటు చేయాలన్నారు. హెూం ఓటింగ్ టీములకు శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మే, 3న ప్రారంభం అవుతున్నందున, దీనికి ముందు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రోజువారి హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ భద్రపర్చుటకు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం ను తెరవడం, మూయడం చేసు సందర్భంలో అభ్యర్థులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో తెరవడం, మూయడం చేయాలన్నారు. వివిస్టి టీములని క్రియాశీలం చేయాలన్నారు. అనుభవజ్ఞులైన వీడియోగ్రాఫర్ లను వివిస్టి టీములలో వినియోగించాలన్నారు. మేజర్ సభలు, కార్యక్రమాల్లో సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక సదుపాయాలకల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో మంజూరు పనులు ఈ నెల 23 లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే నెల 1,2, 6,7 తేదీల్లో పోలింగ్ శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్రియాశీలకంగా వుంటూ, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి సంతను ఆకస్మికంగా సందర్శించిన ఎండోమెంట్ డిసి




కారేపల్లి, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయ సంతను ఆదివారం దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ తన్నీరు శ్రీకాంత్ రావు సందర్శించారు. సంత నిర్వహణలో లోపాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలన చేశారు. ప్రధానంగా సంత చుట్టు కాంపౌండ్ వాల్! లేకపోవడంతో పాటు ఇతర విషయాలపై సంబంధిత ఎండోమెంట్ సిబ్బంది పి మోహన కృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాడిసి మాట్లాడుతూ సంతకు తరలించే మేకల వాహనాలను నాలుగింటిని తనిఖీ చేశామన్నారు. వీటిలో సంబంధిత యాజమాన్యాల దగ్గర ఉన్న మేకలకు రసీదులో ఉన్న వాటికి తేడా గమనించామన్నారు. అదేవిధంగా సంతకు వచ్చే మేకల వివరాలను ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని దానికి అనుగుణంగానే రసీదు ఇవ్వవలసి ఉంటుందన్నారు. కాంపౌండ్ వాల్ కు సంబంధించి నిర్ణయం తీసుకుంటామని త్వరలోనే మరొకసారి సంతను సందర్శించి మౌలిక వసతుల విషయమై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. డిసి తో పాటు ఈవో వి.వి నరసింహారావు ఇన్స్పెక్టర్ సమత మేనేజర్ నల్ల మోతు శేషయ్య లు పాల్గొన్నారు

## జిల్లాలో పలు ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొన్న దయాకర్ రెడ్డి

- మమత రోడ్డులో ఆరా డ్యాన్స్ స్కూల్ ప్రారంభం.
- పలు వివాహ వేడుకలకు హాజరు.





ఖమ్మం ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. నగరంలోని మమత ఆస్పత్రి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరా డ్యాన్స్ స్కూల్ ను ప్రారంభించారు. మంచి నృత్య ప్రదర్శనల శిక్షణతో నిర్వాహకులు చక్కటి ఆదరణ పొందాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం 59వ డివిజన్ దానవాయిగూడెంలో మద్దెల నారాయణ కుమారుడు, ఖమ్మం రూరల్ మండలం సాయిప్రభాత్ నగర్ లోని చల్లపల్లి గార్డెన్స్ లో తుమ్మ నాగచంద్రారెడ్డి కుమారుడు, మద్దులపల్లిలో తూమాటి నారాయణ కుమారుడు, ఖమ్మం నగరంలోని వాసవి గార్డెన్స్ లో జబ్బూరి రమణారెడ్డి కుమారుని పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించి నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కారేపల్లిలో ఇమ్మడి తిరుపతిరావు ఇంట్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో జరిగిన పంచెకట్టు వేడుకకు హాజరె చిన్నారులను ఆశీర్వదించారు.

## సింగరేణి మండలంలో విపరీతమైన అకాల వర్షం

### విరిగిపడ్డ వృక్షాలు... యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్న పోలీస్ సిబ్బంది.



కారేపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలో ఆదివారం సాయంత్రం విపరీతమైన గాలితో ఉరుములు మెరుపులతో అకాల వర్షం కురిసింది. ఈ వర్షానికి వాతావరణం చల్లబడ్డది, కానీ విపరీతమైన గాలితో మండల పరిధిలోని గిద్దెవారి గూడెం స్టేజి వద్ద రోడ్డుకు అడ్డంగా పెద్ద వృక్షం పడిపోయింది. దీంతో ఇల్లందు ఖమ్మం ప్రహదాన రహదారి మార్గంగా వెళ్లే వాహనదారులకు రహదారి మార్గం లేకపోవడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కారేపల్లి సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్. రాజారాం తమ సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రహదారి కి అడ్డంగా పడినటువంటి చెట్టును తొలగించి రహదారి క్లియర్ చేసి ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. ఈ సంఘటనపై వాహనదారులు ప్రజలు పోలీసు వారి సేవలను అభినందించారు. .

## విహే ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు శిక్షణ తరగతులు

ఖమ్మం ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి. వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు యోగ , హ్యాండ్ రైటింగ్ , డ్రాయింగ్ , వ్యక్తిత్వ వికాసం అంశాలతో బాలవికాస్ - సమ్మర్ క్యాంపు ,10 , ఇంటర్ , డిగ్రీ విద్యార్థులకు ఎంఎస్ ఆఫీస్ కోర్స్ గురువారం 25 ఏప్రిల్ 2024 నుండి ప్రారంభించబడతాయని విద్యార్థులు , యువత ఈ అవకాశాన్ని









ఉపయోగించుకోవాలని సంస్థ బాధ్యులు చంద్ర శేఖర్ , బోనాల రామకృష్ణ లు తెలిపారు . ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నెంబర్ల ను 8466056999 , 7891345999 సంప్రదించి నమోదు చేసుకోగలరని కోరారు . ఈ కార్యక్రమంలో విహే బాధ్యులుకేశవ్ పటేల్ , జయంత్ , మాధవి , రామిరెడ్డి పాల్గొన్నారు .

## పేరువంచలో పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం




కల్లూరు ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని పేరువంచ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నందు 1989- 90 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం జరిగినది. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులైన శ్రీనివాస రావు,వెంకటేశ్వర రెడ్డి లను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకుని పరవశించిపోయారు. విద్యార్థులు కుటుంబ సమేతంగా విచ్చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. హై స్కూల్ మాథ్స్ ఉపాధ్యాయులు షేక్ మౌలాలి విద్యార్థిని విద్యార్థులు సీతారాం రెడ్డి,వెంకట్రాంరెడ్డి, కృష్ణ,అప్పలరాజు,జితేందర్ రెడ్డి,రామారావు,జయప్రద, నిచ్చుల,సుజాత లక్ష్మి,ప్రమీల,రాజు,బద్రి ప్రసాద్, రాందాస్ తదితర పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# పదోన్నతుల,బదిలీల కౌన్సిలింగ్‌ను ప్రారంభించి వేసవి సెలవుల్లో పూర్తిచేయాలి

## బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాల్లి


## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య డిమాండ్



బోనకల్, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:

అక్టోబర్లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఈ విద్యా సంవత్సరం పాఠశాల చివరి పని దినం ఏప్రిల్ 23వ తేదీన రిలీవ్ చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బ్రాహ్మణపల్లి నందు యుటిఎఫ్ కార్యకర్త గంగసాని శ్రీనివాసరావు సంస్మరణ సభ జరిగింది.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బదిలీలు నిర్వహించి రిలీవ్ చేయకపోవడం వల్ల బదిలీలు చేసి ఉపయోగం ఏముందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మధ్యంతరంగా నిలిచిపోయిన పదోన్నతుల,బదిలీల కౌన్సిలింగ్ ను ప్రారంభించి వేసవి సెలవుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని,టెట్ ఉత్తీర్ణత కావడానికి ఐదు సంవత్సరాల కాల పరిమితి విధించి పదోన్నతులు పూర్తి చేయాలని తద్వారా హైస్కూల్లో సబ్జెక్టు టీచర్ల కొరతను అధిగమించవచ్చని ప్రభుత్వానికి సూచించారు.టెట్ ఉత్తీర్ణత మార్కులను 35 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టియస్ యుటిఎఫ్ పనిచేస్తుందని తెలియజేశారు. గంగసాని శ్రీనివాసరావుకు నివాళులర్పించి, కుటుంబ సంక్షేమ నిధి పథకం నుండి ఆరులక్షల రూపాయల చెక్కును సంఘ పక్షాన వారి శ్రీమతికి అందజేయమైనది. ఒక్కరి కోసం అందరం అందరికోసం ఒక్కరం అనే సామాజిక బాధ్యతతో కుటుంబ సంక్షేమ నిధి పథకాన్ని ప్రారంభించామని,ఇప్పటివరకు ఈ పథకంలో చేరి చనిపోయిన 20 మంది సభ్యులకు కోటి ఇరవై లక్షల రూపాయలను చెల్లించామని,సామాజిక బాధ్యతతో కుటుంబాలను ఆదుకోవడం కొరకు టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని కుటుంబ సంక్షేమ నిధి పథకం కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు.టీఎస్ యుటిఎఫ్ ఉన్నంతవరకు కుటుంబ సంక్షేమ నిధి పథకం ఉంటుందని,మరణించిన కుటుంబాలకు భరోసానిస్తూ, ఆర్థికంగా ఆరు లక్షల రూపాయలు సంఘ పరంగా అందజేస్తామని వారు తెలియజేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పండిట్స్,పీఈటీల అప్ గ్రేడ్ పోస్టులను పాఠశాలల వారీగా విభజించి పదోన్నతులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలని,పార్లమెంట్ ఎన్నికల అనంతరం పెండింగ్ డి.ఎ లను విడుదల చేయాలని,మెరుగైన ఫిట్మెంట్ తో పిఆర్సి అమలు చేయాలని,అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా ఆరోగ్య కార్డులను అమలు చేయాలని కోరారు.ఈ సంస్మరణ సభలో జిల్లా కార్యదర్శులు రంజాన్, సుధాకర్,ఉద్దండ్,శ్రీనివాసరెడ్డి ,రామకృష్ణ ,జి రామకృష్ణ, వినోదరావు,వీరయ్య,సీనియర్ నాయకులు ఆంజనేయులు, కెసి.వెంకటేశ్వర్లు,మీరాఖాన్, హనుమంతరావు,సర్వర్ బాబు,లక్ష్మి, జరీనా,రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ మంచినీరు కలర్ మారి దుర్వాసన

## - ప్రమాదం లో ప్రజలు ఆరోగ్యం

## - మంచి నీటి అవసరాలకు వైరా రిజర్వాయర్‌కు సాగర్ జలాలు విడుదల చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



వైరా, ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి ): వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచి నీరు కలర్ మారి దుర్వాసన తో కూడి వస్తున్నాయి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో కలుషితం మైన నీరు మీడియా కి వివరించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత పది రోజులుగా వైరా మున్సిపాలిటీ, మండల పరిధిలో కలర్ మారి దుర్వాసన తో కూడి మంచి నీరు సరఫరా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. వైరా రిజర్వాయర్ నుంచి 12 మండలాల ప్రజలకు మంచి నీరు సరఫరా అవుతున్నది అని అన్నారు. వైరా రిజర్వాయర్ నీటి మట్టం 7 అడుగులు పడిపోయిన ప్రభుత్వం సాగర్ జలాలు విడుదల చేయలేదని అన్నారు. మే నెలకు మరింత గా నీటి మట్టం తక్కువ అయి మిషన్ భగీరథ మంచినీరు సరఫరా జరగడం సాధ్యం కాదని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు పరిశుభ్రమైన మంచి నీరు సరఫరా చేయాలంటే వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు తూము సుధాకర్, సంక్రాంతి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం..

ఖమ్మం ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి



ఈరోజు తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి రామనాథం గారి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది, ముందుగా కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణా లోకసభ ఎన్నికల్లో కూడా పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారం పార్టీ శ్రేణులు నడచు కోవాలని అన్నారు రాష్ట్రాలవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, తెలుగు ప్రజలు వారి అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. ఆంధ్ర రాజకీయల్లో ఎన్డీఏ,జనసేన,తో కలిసి పొత్తులో తెలుగుదేశంపార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పూర్వవైభవాన్ని పుంజుకుంటుందని అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ తరువాత చంద్రబాబు నాయుడు వారి పరిపాలన విధానం అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందించిన తెలుగుదేశంపార్టీని తెలుగు రాష్ట్రాల ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, చుండూరు రాజేశ్వరి, వాసిరెడ్డి భాస్కర్ రావు, మేడిపల్లి రాణి, కట్రం స్వామి, బీవీ రాఘవులు, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, పసలం వెంకటేశ్వర్లు, పోటు సరస్వతి, మందపల్లి రజిని, ఆర్ఎం రామయ్య, తాళ్లూరి అప్పారావు, నల్లమాస మల్లయ్య, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## వైరా మున్సిపాలిటీలో ముమ్మరంగా ఓటర్ అవగాహన కార్యక్రమాలు


వైరా, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా వైరా మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వేణు మాట్లాడుతూ 100% ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా స్వీప్ మోడల్ అధికారి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ పోటీ పరీక్షల్లో 938 వ ర్యాంకు సాధించిన సాయి అలేఖ్యకు ఘన సన్మానం

**– ముఖ్య అతిథిగా డిఐజి చౌటూరి వెంకటేశ్వరరావు**

**సివిల్స్ సాధించి నాన్న కోరిక నెరవేర్చడం ఎంతో ఆనందంగా ఉంది -సాయి అలేఖ్య**

**ఘనంగా స్వాగతం పలికిన గోవిందాపురం గ్రామస్తులు**



బోనకల్, ఏప్రిల్ 21,ప్రజాజ్యోతి: 2023 యూపీఎస్సీ పోటీ పరీక్షల్లో 938వ ర్యాంకు సాధించి స్వగ్రామానికి వచ్చిన హెడ్ కానిస్టేబుల్ రావూరి ప్రకాష్ రావు కుమార్తె సాయి అలేఖ్యకు గోవిందాపురం(ఎల్)గ్రామంలో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఐజి చౌటూరి వెంకటేశ్వరరావు సాయి అలేఖ్యకు ఘనంగా పూలమాలలు వేసి అభినందించారు. గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు.గ్రామ పొలిమేర నుంచి గ్రామ ప్రజల సమక్షంలో పెద్ద ఎత్తున కులమతాలకు పార్టీలకు అతీతంగా డప్పు వాయిద్యాలతో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమం వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు.సన్మాన సభలో పాల్గొన్న ముఖ్య అతిథి చౌటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాయి అలేఖ్య కుటుంబం నిరుపేద కుటుంబమైన రావూరి వెంకటరామయ్య కుమారులు వారి నాన్న స్ఫూర్తితో మంచి స్థాయిలో ఉన్నారని వారి తాత రావూరి వెంకటరామయ్యను స్ఫూర్తి తీసుకొని చదవాలి ఎదగాలి అనే స్ఫూర్తితో సాయి అలేఖ్య గోవిందాపురం(ఎల్) గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని వారి అమ్మానాన్న,పెదనాన్న,బాబాయ్ వారి కుటుంబ సభ్యుల సహకారంతో అలేఖ్య ఈ స్థాయికి ఎదిగిందని అన్నారు.సాయి అలేఖ్యను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ మంచిగా కష్టపడి చదవాలని,ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిచారు.అనంతరం సాయి అలేఖ్యను శాలువతో కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దామ స్వరూప మాట్లాడుతూ సాయి అలేఖ్య మా స్టూడెంట్ గా ఉన్నప్పుడు అలేఖ్యను మంచిగా చదవాలని ప్రోత్సహించే వారిని అలేఖ్య నువ్వు ఐపీఎస్ లేదా ఐఏఎస్ కావాలని మంచి ర్యాంకు రావాలని సలహా సూచనలు ఇచ్చేవారని అన్నారు.నేను ఆనాడు అన్న మాటలు అలేఖ్య తన గోల్ గా పెట్టుకోని నెరవేర్చిందని తెలిపారు.నాన్న కోరికను నెరవేర్చా :చిన్ననాటి నుంచి బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్ కావాలని మా నాన్న చెప్తుండేవారు.ఇంటర్ తర్వాత బీటెక్ కాకుండా డిగ్రీ చదివాను.అనంతరం సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన సాయి అలేఖ్య మాట్లడుతూ సివిల్స్ సాధించి నాన్న కోరిక నెరవేర్చడం ఎంతో ఆనందంగా ఉన్నదనీ తెలిపింది.ప్రతి ఒక్కరు గోల్ పెట్టుకొని కష్టపడి చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య మాజీ సొసైటీ సీఈవో ఏడునూతుల లక్ష్మణరావు ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత మాజీ సర్పంచ్ ఉమ్మనేని బాబు,కళ్యాణపు నాగేశ్వరరావు మాజీ గ్రామ సర్పంచ్ మాదినేని నారాయణ లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు ఐలూ రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు ఉమ్మనేని కోటయ్య రావూరి వారి కుటుంబ సభ్యులు రావూరి రాజు రావూరి ప్రకాష్ రావూరి అశోక్ కానిస్టేబుల్ షేక్ అమీర్ కలిశా సైదాయ,ప్రభాకర్ వెంకటేశ్వరావు ప్రభాకర్ మున్నా సైదులు శైలజ లక్ష్మణ్ తదితరులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



# ఉపాధ్యాయ రంగానికే శ్రీనివాసరావు ఆదర్శవంతుడు

**చాలామంది మాటలు చెబుతారు,కానీ చేయరు**
**శ్రీనివాసరావు చెప్పకుండా చేసి ఆచరణలో చూపిస్తారు**
**క్రమశిక్షణ, పట్టుదల, నీతి నిజాయితీకి మారు పేరు శ్రీనివాసరావు**
**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ**

బోనకల్, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:

గంగసాని శ్రీనివాసరావు ఉపాధ్యాయ రంగానికి ఆదర్శవంతంగా నిలిచాడని అతనిని ఆదర్శంగా తీసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు అందరూ పై ఉందని టీఎస్ ఈటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య అన్నారు. బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వైరా మండల పరిధిలోనే పాలడుగు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగసాని శ్రీనివాసరావు సంస్మరణ సభ జిల్లా కార్యదర్శి సుధాకర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత శ్రీనివాసరావు చిత్రపటానికి కే జంగయ్య కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు రంజాన్, ఉద్దండు, షరీఫ్, గుగులోతు రామకృష్ణ తదితరులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమస్మరణ సభలో జంగయ్య మాట్లాడుతూ శ్రీనివాసరావు మరణం టీఎస్ యుటిఎఫ్ కు తీరని లోటు అన్నారు. వృత్తి పట్ల ఎంతో క్రమశిక్షణ కలిగి అంకితభవంతోవిద్యాభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు అన్నారు. వృత్తిపట్ల అంత అంకిత భావం కలిగిన వ్యక్తులు అరుదుగా ఉంటారని, అటువంటి వారిలో శ్రీనివాసరావు ప్రథమ స్థానంలో ఉంటారని కొనియాడారు. చాలామంది చెబుతారు, కానీ చేయరు, కానీ శ్రీనివాసరావు మాత్రం చెప్పినవి చేయడమే కాక చెప్పని విషయాలను కూడా చేసి చూపించడంలో అగ్రభాగాన ఉంటారని కొనియాడరు. శ్రీనివాసరావు ఎక్కువగా మధిర మండలంలో పనిచేశారని, ఆ తర్వాత ప్రస్తుతం వైరా మండలంలో పనిచేస్తున్నారని అతను ఏ పాఠశాలలో పనిచేసిన విద్యాభివృద్ధికి చేసిన కృషి మనం మరో లేవమన్నారు. సిరిపురం పాఠశాలలో పనిచేస్తున్న సమయంలో ఒరిస్సా నుంచి వచ్చిన వలస కూలీల పిల్లలు కట్టుబట్టలు లేకుండా కొండల్లో గుట్టల్లో ఆడుకుంటుంటే వారిని పాఠశాలకు తీసుకువచ్చి విద్యాబుద్ధులను నేర్పించి ఆర్థికంగా ఆదుకున్న మంచి ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు అని కొనియాడారు. రాష్ట్రంలో టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధిని (ఎఫ్ డబ్ల్యూ ఎఫ్) ను ఏర్పాటు చేసిందన్నారు. కుటుంబ సంక్షేమ నిధిలో సభ్యుడిగా ఉండి మృతి చెందిన ఉపాధ్యాయుడికి ఆ సంక్షేమ నిధి నుంచి తక్షణం ఆరు లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధిని ఉపాధ్యాయ కుటుంబాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికీ ఈ సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 20 మంది ఉపాధ్యాయులకు మరో ఇద్దరికి కోటి 20 లక్షల రూపాయలు అందజేసినట్లు ఆయన తెలిపారు. కరోనా సమయంలో టి ఎస్ యు టి ఎఫ్ అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి కొన్ని వేల మందిని ఆదుకున్నట్లు తెలిపారు. కరోనా వచ్చిన సమయంలో టి.ఎస్. టి.ఎఫ్ సామాజిక స్పృహతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులందరూ శ్రీనివాసరావుని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు.

**శ్రీనివాసరావు మహెూన్నతమైన వ్యక్తి:**
**ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి**

గంగసాని శ్రీనివాసరావు ఉపాధ్యాయ వృత్తిలో మహెూన్నతమైన వ్యక్తి అని ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు కొనియాడారు. శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాట్లాడవలసి ఉందని, కానీ ఆయన సంస్మరణ సభలో మాట్లాడే పరిస్థితి రావడం చాలా బాధాకరమన్నారు. శ్రీనివాసరావు మృతి ఉపాధ్యాయ రంగానికి తీరని లోటు అన్నారు. వృత్తి తప్ప మరో వ్యాపకం లేని శ్రీనివాసరావు మన నుంచి దూరం కావటం విద్యారంగానికి



పూడ్చలేని లోటు అన్నారు. అన్ని రంగాలలో శ్రీనివాసరావు ముందు బాగాన ఉంటాడని, అటువంటి వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందటం కుటుంబానికి తీరని లోటు అన్నారు. 10 లక్షల మందిలో ఒకరికి మాత్రమే ఆ వ్యాధి వస్తుందని, ఆ వ్యాధి శ్రీనివాసరావు లాంటి మంచి వ్యక్తికి రావడం మన అందరి దురదృష్టకరమన్నారు.

**కుటుంబ సభ్యులకు ఆరు లక్షల చెక్కు అందజేత:**

టీఎస్ యుటిఎఫ్ నూతనంగా ఏర్పాటు చసిన కుటుంబ సంక్షేమ నిధి (ఎఫ్ డబ్ల్యూ ఎఫ్) నుంచి ఆరు లక్షల రూపాయల చెక్కును మృతిని భార్య ప్రమేల కుమారులు అన్వేష్, రాంకీలకు కే జంగయ్య, రాజశేఖర్ రెడ్డి, పారుపల్లి నాగేశ్వరరావు, గుగులోతు రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, వైరా మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ జిల్లా టి. హనుమంతరావు మధిర మండల నాయకులు టి ఆంజనేయులు, మధిర మండల ప్రధాన కార్యదర్శి ఎస్ వీరయ్య మండల అధ్యక్షులు వినోద్ రావు, ఆర్ లక్ష్మణరావ ముదిగొండ ఎంఈఓ రామాచారి వైరా ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మధిర, వైరా మండలాల నుంచి పెద్ద సంఖ్యలో సహచర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ం

## విద్యాశాఖలో ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య డిమాండ్ చేశారు

వైరా, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా బాలికోన్నత పాఠశాలలో పదవి విరమణ పొందిన కోప్పుల సరస్వతి ఉపాధ్యాయురాలికి టీఎస్ యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, యూటి ఏఫ్ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాం నుంచి విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయుల సమస్యలు పెండింగ్ లో ఉండటం వలన విద్యారంగం కుంటుపడిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దీంతో పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత తీవ్రంగా ఉందని దీని వలన పాఠశాలలు సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్క రించాలని కోరారు.రాష్ట్రం వ్యాప్తంగా ఖాళీగా ఉన్న జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి, విద్యాశాఖలో ఇంచార్జ్ అధికారుల పరిపాలన వలన విద్యారంగ సమస్యలు కుంటుపడుతున్నాయి, కొత్త ప్రభుత్వంలోనైనా విద్యారంగ సమస్యల పరిష్కరించి ఉపాధ్యాయుల బదిలీలు కొత్తగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల వైరా మండలం పాలడుగు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు గంగసాని శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి చెందాడు, శ్రీనివాసరావు కుటుంబానికి టీఎస్ యుటిఎఫ్ కుటుంబ భరోసా పథకం కింద రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శిలు రంజాన్ సుధాకర్, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, హనుమంతరావు, సర్వర్ బాబు, చల్లా కృష్ణారావు, చంద్రశేఖర్, యోహాన్, యుటిఎఫ్ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం... తడిసి ముద్దయిన మొక్కజొన్నలు



తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎర్రగడ్డ, గోపాలపురం గ్రామాలలో అకాల గాలి వాన బీభత్సం రైతుల్ని మరోసారి ముంచింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట వానకు నేలపాలైంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కళ్లముందే తడిసిముద్దవుతుంటే ఏం చేయాలో తెలియక అన్నదాతలు తల్లడిల్లిపోయారు. రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పంటలు సాగుచేసి పండించి ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యంపై కప్పిన టార్పాలిన్ కవర్లు బీభత్సంగా గాలి రావడంతో ఎగిరి పోయాయి, తర్వాత కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అకాల వర్షంతో అన్నదాత అతలాకుతలం కాగా, రైతుల కళ్ళల్లో కన్నీరు కనిపిస్తుంది. మండల పరిధిలోని ఎర్రగడ్డ, గోపాలపురం గ్రామాల్లో. ఈ క్రమంలో సాయంత్రం వీచిన గాలి దుమారానికి, భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు గత్యంతరం లేక ధాన్యం సంచుల చుట్టూ నీరు జాలు వారకుండా మట్టితో కట్టలు కట్టి, నీటిని ఎత్తి పారబోశారు. చేతికి వచ్చిన పంట అంతా నష్టపోయాం. అప్పుల సమస్య ఎక్కువైంది. సమస్యలు పెరిగిపోయాయి. ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలి. బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## బీజేపీ ఎంపీ అభ్యర్థి... ఆల్ రౌండ్ స్పోర్ట్స్ స్టార్...

### క్రీడలకు పెద్దపీట, కోచ్‌లకు ప్రోత్సాహం





ఖమ్మం ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి

తాండ్ర వినోద్ రావు హామీ ..స్వతహాగా క్రీడాకారుడు అయిన ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారు ఆదివారం నాడు సర్దార్ పటేల్ స్టేడియం లో సందడి చేశారు. మార్నింగ్ వాక్ లో భాగంగా ఆయన ఉదయాన్నే స్టేడియం చేరుకొని వాకింగ్ చేస్తూ వాకర్లను పలకరించారు. విద్యార్థి దశలో దాదాపు అన్ని ప్రధాన ఆటల్లో ప్రవేశం ఉన్న వినోద్ రావు గారు గోల్ఫ్ లో జాతీయ స్థాయిలో అనేక టోర్నమెంట్ లలో పాల్గొని ప్రతిభ చూపారు. వారి కుమారుడు వినయ్ రావు రాష్ట్ర స్థాయి అథ్లెట్ కూడా. వినోద్ రావు గారు ఆర్చరీ, బాస్కెట్ బాల్, టెన్నిస్, బాడ్మింటన్ కోర్టులలో దిగి కాసేపు ఆడి క్రీడాకారులతో, కోచ్ లతో మాట్లాడారు. తనకు క్రీడల ప్రాముఖ్యం తెలుసునని, వాకర్స్ కు, క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తాను ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటగాళ్ల జీవితాల్లో కోచ్ ల పాత్ర ఎంతో ఉందని, వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని చెప్పారు. పలువురు వాకర్లు తమకు మోదీ గారి పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేయడం సంతోషం కలిగించిందని వినోద్ రావు తెలిపారు. వినోద్ రావు గారి తో పాటు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, 2టౌన్ అధ్యక్షులు తాళ్ళోత్ భద్రం, అర్బన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, భిక్షపతి చావా కిరణ్,రీగన్ ప్రతాప్ సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం




ఖమ్మం ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి

ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశం శెణులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్సీ తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర , ఖమ్మం అభ్యర్థి నామా నాగేశ్వర రావు , టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి కామెంట్స్ కాంగ్రెస్ పార్టీ గుండాలతో హత్య కావించబడిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేసీఆర్ గారి నాయకత్వంలోనే రాష్ట్రం ముందుకు వెళ్ళింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హత్యా రాజకీయం జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదా..? కేసీఆర్ ఉద్యమ సమయంలో రక్తపు బొట్టు కిందపడకుండా రాష్ట్రాన్ని సాధించుకున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు వచ్చి ప్రజలను ఓట్లు అడగడం సమంజసం కాదు.ుకు అనుకూలంగా ఉన్న ఛానెల్, పేపర్ లలో కథనాలు రాపిస్తే నిజాలు అయిపోవు అని గుర్తించాలి. సుపారి ఇచ్చాం అంటున్నారు.. మన జిల్లాకు, రాష్ట్రానికి సూపారి ఇచ్చే అలవాటు లేదు, ఇది తెలంగాణ.. బీహార్, రాయలసీమ ప్రాంతాలు కాదు.ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేశామే తప్పా, ఇటువంటి చర్యలకు మేము ఎప్పుడు పాల్పడలేదు.. పాల్పడం కూడా.అప్పటి మాజీ మంత్రి మీద దాడికి కుట్ర చేశాం అంటున్నారు, ఆయనకు పేరు వస్తుంటే దాడి ఎందుకు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికలు వస్తుంటే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు, ఇప్పుడు ఎలా ఓట్లు అడగాలో అర్థం కాక అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు.నిజంగా మీకు దమ్ము ధైర్యం ఉంటే పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజమని తేలితే చట్టరీత్య చర్యలు తీసుకోండి.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన 4 నెలల్లోనే వ్యతిరేకత వచ్చి నామా నాగేశ్వరరావుకు అనుకూలంగా సర్వే లు వస్తున్నాయి.బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గారి కామెంట్స్.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అధికారంలోకి రాగానే 6 హామీలు నెరవేరుస్తామని మాట తప్పరు. కాంగ్రెస్ పార్టీ మీద అన్ని వర్గాల్లో ఉన్న ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది.10 ఏళ్లు సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని, పుష్కలంగా ఉన్న నీళ్లను ఎండబెట్టి కరువు తీసుకుని వచ్చారు. మన జిల్లాలో కూడా పంట నష్టం వచ్చింది, మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం.. పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం ప్రకటించాలని కానీ ప్రభుత్వం పట్టించుకోలేదు.మేము రాష్ట్రంలో, కేంద్రంలో రాష్ట్రం తరపున పోరాడుతాం. నెల నుండి మేమంతా మొదటి విడతగా అన్ని మండలాల్లో ప్రచారం నిర్వహించాం.

జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో సమస్యలు వచ్చాయి. రైతు బంధు కూడ ఇప్పటికీ రైతుల ఖాతాలో పడలేదు.తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో ఆశీర్వదిస్తారు. 17 వ లోక్ సభలో 4 బీజేపీ, 3 కాంగ్రెస్ వాళ్లు ఉన్నారు తెలంగాణ రాష్ట్రం గురించి లోక్ సభ లో ఏ ఒక్కరూ మాట్లాడలేదుతెలంగాణ ప్రజల తరపున కొట్లాడింది కేవలం బీఆర్ఎస్ పార్టీనే. ఇవన్నీ తెలంగాణ ప్రజలు గమనించాలి.మన తెలంగాణ గొంతుక పార్లమెంట్ లో వినిపించాలి అంటే బీఆర్ఎస్ ఎంపీ లను అధిక సంఖ్యలో గెలిపించాలి. ఈ నెల 29 న జిల్లాలో మన నాయకుడు జిల్లాకు రానున్నారు, భారీ రోడ్ షో ఉంటుంది, ఆ రోజు రాత్రి ఇక్కడే మన నాయకుడు బస చేస్తారు.రాజ్యసభ సభ్యులు, ఎంపీ గాయత్రి రవి కామెంట్స్.గత 20 రోజులుగా నామా నాగేశ్వరరావు ప్రచారం నిర్వహిస్తున్నాం. ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసిన నాయకుడు, ఖమ్మం జిల్లాకు రహదారులు వచ్చేలా చేసిన నాయకుడు నామా నాగేశ్వరరావు. ఆర్ ఎస్ పార్టీ బీజేపీ కి బి-టీం అంటారు. బీజేపీ ప్రవేశ పెట్టిన రైతుల చట్టాలను వ్యతిరేకించింది మేమే. మళ్ళీ ఒకసారి ఖమ్మం జిల్లా అభివృద్ధి తో ముందుకు వెళ్ళాలి అంటే నామా నాగేశ్వరరావుకు ఓటు వేసి గెలిపించాలి.తెలంగాణ రాష్ట్రం సాధించుకుని అన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్రం ముందుకు వెళ్ళింది.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ 12 స్థానాల్లో విజయం సాధిస్తున్నాం, అందులో నామా నాగేశ్వరరావు అన్న ఉంటారు. నారాయణఖేడ్ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తను కాంగ్రెస్ నాయకులు చేసిన హత్యను ఖండిస్తున్నాం.ఫోన్ ట్యాపింగ్ విష యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొదలు పెట్టి ఖమ్మంకుకూడా తీసుకుని వచ్చారు.